# తెలంగాణ వినియోగదారుల వ్యవహారాల విభాగం

## హైదరాబాద్

పత్రిక ప్రకటన : తేదీ : 27.01.2019

## వినియోగదారుల ఫిర్యాదులపై
## రేపటి నుంచి హైదరాబాద్‌లో సర్క్యూట్ బెంచ్ ప్రారంభం
## జాతీయ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ శ్రీ ఆర్.కె. అగర్వాల్‌తో
## కార్యదర్శి శ్రీ అకున్ సబర్వాల్ భేటీ

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించి వినియోగదారుల కమీషన్‌లో పెండింగ్‌లో ఉన్న వినియోగదారుల ఫిర్యాదుల అప్పీలు, రివిజన్ పిటిషన్‌లపై జాతీయ వినియోగదారుల వివాదాల, రిడ్రెసల్ కమిషన్ (ఎన్‌సిడిఆర్‌సి) సర్క్యూట్ బెంచ్ రేపటి నుంచి హైదరాబాద్‌లో విచారణ ప్రారంభించనున్నది.

ఈ కేసుల విచారణకు గాను ఆదివారం నాడు హైదరాబాద్‌కు వచ్చిన జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కారాల కమిషన్ (National Consumer Disputes Redressal Commission) ఛైర్మన్ జస్టిస్ శ్రీ ఆర్.కె. అగర్వాల్‌ను తెలంగాణ వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి శ్రీ అకున్ సబర్వాల్ మర్యాదపూర్వకంగా కలిశారు.

జిల్లా వినియోగదారుల ఫోరంల బలోపేతంపై ఆయా జిల్లాల ఫోరం అధ్యక్షులు, సభ్యులతో ఈ సందర్భంగా సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ శ్రీ ఎం.ఎస్.కె. జైస్వాల్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాల్లో వినియోగదారుల ఫోరంల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 8వ తేదీ వరకు ఆదర్శనగర్‌లోని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన సర్క్యూట్ బెంచ్‌లో వినియోగదారుల భద్రతా చట్టం, 1986 ప్రకారం పెండింగ్‌లో ఉన్న కేసులను విచారణకు చేపట్టనుంది.

జాతీయ వినియోగదారుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఆర్.కె. అగర్వాల్, సభ్యురాలు ఎం. శిరీష నేతృత్వంలో ఏర్పాటైన సర్క్యూట్ బెంచ్ సోమవారం ఉదయం 10.30 గంటలకు కేసుల విచారణను చేపట్టనున్నది.

వినియోగదారుల ఫిర్యాదులకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల కమిషన్‌లో దాదాపు 2685 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

రేపటి నుండి ఫిబ్రవరి 8వ తేదీ లోపు కోటీ రూపాయలు అంతకు పైబడిన ఫిర్యాదులను కూడా వినియోగదారులు ఈ సర్క్యూట్ బెంచ్‌కు నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. ఈ రెండు రాష్ట్రాలకు సంబంధించి కొత్తగా అప్పిల్స్‌గాని, రివిజన్ పిటిషన్స్‌గాని నేరుగా ఈ సమయంలో దాఖలు చేసుకోవచ్చు.

**నోట్:** జస్టిస్ శ్రీ ఆర్.కె. అగర్వాల్‌ను కలిసిన కమిషనర్ శ్రీ అకున్ సబర్వాల్, చిత్రంలో జస్టిస్ శ్రీ ఎం.ఎస్.కె. జైస్వాల్.